ENADU 19 JUN 2021

## నూతన కార్యవర్గం ఎన్నిక

**యానాం:** యానాం ట్యాక్సీ యూనియన్ నూతన కార్యవర్గాన్ని శుక్రవారం స్థానిక ద్రాక్షారామ రోడ్డులోని కార్ల స్టాండులో లేబర్ ఇన్‌స్పెక్టర్ మహేంద్రవర్మ సమక్షంలో సభ్యులంతా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కాకులపాటి వీవీ సత్యనారాయణ, ఉపాధ్యక్షుడిగా కుంచే సత్యనారాయణ, కార్యదర్శి అబ్దుల్ సమ్మద్, సంయుక్త కార్యదర్శి ఇళ్ల శ్రీనివాస్, కోశాధికారి మెండి వెంకటేశ్వరరావు, కన్వీనర్‌గా పితాని యేసురత్నం ఎన్నికయ్యారు.

## యానాంలో 21 నుంచి పాఠశాలలు

**యానాం:** యానాంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్ని ఈ నెల 21నుంచి పునః ప్రారంభించనున్నట్లు విద్యాశాఖాధికారి లక్ష్మణప్రవీణ్ తెలిపారు. సర్వశిక్షాభియాన్ సమావేశ మందిరంలో గురు, శుక్రవారాల్లో ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల ఉపాధ్యాయులకు ఆన్‌లైన్ బోధనపై మార్గదర్శకాలు జారీచేశామన్నారు.

## ఆగస్టు 15 నాటికి నూరుశాతం వ్యాక్సినేషన్

యానాం: ఆగస్టు 15 నాటికి 18 ఏళ్లు దాటిన వారందరికీ టీకా వేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని యానాం ప్రాంతీయ పరిపాలనాధికారి అమన్‌శర్మ అన్నారు. యానాంలో 39 వేల మందికి వ్యాక్సిన్ వేయడం లక్ష్యంకాగా, శుక్రవారం మధ్యాహ్నం నాటికి 11,462 మందికి టీకా వేశామన్నారు. కొవిడ్ పాజిటివిటీ ప్రస్తుతం 5 నుంచి 7 శాతానికి తగ్గిందన్నారు.

### పది రోజుల్లో టీకా వేయించకుంటే అనుమతులు రద్దు

వ్యాపార సంస్థలు, పరిశ్రమలు, ప్రైవేటు కార్యాలయాల్లో పనిచేసే ప్రతి ఉద్యోగికి పది రోజుల్లో టీకా వేయించకుంటే ఆ తర్వాత ఆయా వ్యాపార, పారిశ్రామిక సంస్థల నిర్వహణ అనుమతులు రద్దు చేస్తామని లేబర్ కమిషనర్ ఎస్‌డీ సుందరేశన్ స్పష్టం చేశారు.

ANDHRA JYOTHI 19 JUN 2021

## అర్హులందరూ టీకాలు వేయించుకోవాలి

యానాం, జూన్ 18: యానాం నియోజకవర్గంలో అర్హులందరూ వ్యాక్సిన్ వేయించుకోవాలని పరిపాలనాధికారి అమన్‌శర్మ కోరారు. శుక్రవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. డాక్టర్ జాకీర్ హుస్సేన్ ప్రభుత్వ పాఠశాలలో, కురసాంపేటలో వ్యాక్సినేషన్ సెంటర్లు ఏర్పాటు చేసినట్టు చెప్పారు. ఇప్పటివరకు యానాంలో 11,462మందికి కొవిషీల్డ్ వ్యాక్సిన్ మొదటి డోస్ వేసినట్టు చెప్పారు. యానాంలో కరోనా కేసులు తగ్గుతున్నా లాక్‌డౌన్ నిబంధనలు యథావిధిగా కొనసాగుతాయన్నారు. 18-44ఏళ్లలోపు వారు ముందస్తు రిజిస్ట్రేషన్ లేకుండా నేరుగా చిరునామ పత్రాలతో వ్యాక్సినేషన్ సెంటర్‌కు వెళ్లి వ్యాక్సిన్ వేయించుకోవచ్చన్నారు.

SAKSHI 19 JUN 2021

## చిరునామా నకలుతో టీకా

**యానాం:** యానాం వాసులైన 18 నుంచి 44 ఏళ్ల ప్రజలకు ఎటువంటి ముందస్తు ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ లేకపోయినా ఇంటి చిరునామాతో కోవిడ్ టీకాలు వేస్తారని ఆర్‌ఏఓ అమన్‌శర్మ శుక్రవారం తెలిపారు. ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## ట్యాక్సీ యూనియన్ కొత్త కార్యవర్గం

**యానాం:** పట్టణంలోని యానాం ట్యాక్సీ యూనియన్ నూతన కార్యవర్గం శుక్రవారం లేబర్ ఇన్‌స్పెక్టర్ మహేంద్రవర్మన్, పోలీస్‌శాఖ సమక్షంలో ఎన్నికైంది. అధ్యక్షుడిగా కాకులపాటి వీవీ సత్యనారాయణ, ఉపాధ్యక్షుడిగా కుంచే సత్యనారాయణ, కార్యదర్శిగా షేక్ అబ్దుల్‌సమద్, సహాయ కార్యదర్శిగా ఇళ్ల శ్రీనివాస్, కోశాధికారిగా మెండి వెంకటేశ్వరరావు, కన్వీనర్‌గా పితాని యేసురత్నంను సమావేశం ఏకగ్రీవంగా ఎన్నుకుంది.

## 21 నుంచి పాఠశాలలకు టీచర్లు

**యానాం:** ఈ నెల 21 నుంచి పాఠశాలలు ప్రారంభిస్తున్నట్టు విద్యాశాఖాధికారి పంపన లక్ష్మణ్ ప్రవీణ్ శుక్రవారం విలేకరులకు తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 వరకు కేవలం ఉపాధ్యాయులు మాత్రమే విధులు నిర్వహిస్తారని ఇంటింటి సర్వే, అడ్మిషన్ దరఖాస్తులు పంపిణీ చేస్తారన్నారు. ఆర్‌ఏఓ అమన్‌శర్మ ఆదేశాల మేరకు విద్యార్థులు కనీస పరిజ్ఞానాన్ని అంచనా వేయడానికి టీచర్లు వర్క్‌షీట్స్‌ను వారి ఇంటికి తీసుకుని వెళ్లి పంపిణీ చేస్తారని వాటిని మూల్యాంకనం చేస్తారని పురోగతిని అంచనా వేస్తారని తెలిపారు.

**380 మంది వర్తకులకు వ్యాక్సినేషన్**

**యానాం:** పట్టణంలోని వర్తకులు 380 మందికి వ్యాక్సిన్ వేసారని, ఇందులో యాజమాన్యాలతో పాటు షాపుల్లో పనిచేస్తున్న సిబ్బంది, 18 ఏళ్ల పైబడినవారు ఉన్నారని వర్తక సంఘం శుక్రవారం ప్రకటనలో తెలిపారు.

PRAJA SAKTHI 19 JUN 2021

## 21 నుంచి విద్యార్థులకు వర్క్‌షీట్లు

ప్రజాశక్తి-యానాం

యానాంలోని ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలలు 21వ తేదీ నుంచి ప్రారంభంకానున్నాయి. ఈ తరుణంలో విద్యార్థులకు అనుమతి లేదనీ, విద్యార్థుల భవిష్యత్ దష్ట్యా ఉపాధ్యాయులు ఒకటి నుండి పదవ తరగతి వరకు సబ్జెక్టుల పరంగా 'వర్క్‌షీట్లు సిద్ధం చేసి విద్యార్థులకు అందిస్తారని యానాం ప్రాంతీయ విద్యాశాఖాధికారి పంపన లక్ష్మణ్ ప్రవీణ్ శుక్రవారం తెలిపారు. ఈ విధానం ద్వారా విద్యార్థులు ఇంటి వద్దనే పాఠాలు నేర్చుకుని తగిన వర్క్ చేసే అవకాశం ఉంటుందని వివరించారు. ప్రతి వారమూ ఉపాధ్యాయులు విద్యార్థుల ఇంటి వద్దకే వచ్చి [illegible]